# ప్రణయలేఖలు

## 1

మేనేజరు ప్రభావతీదేవి స్కూలు టపా చూస్తూ అందులో కుమారి నీల పేరవచ్చిన పత్రికను చూచి ఆశ్చర్యము చెందింది. ఈ పత్రిక ఈ అమ్మాయి కెందుకు వచ్చింది? ఇందులో యీమె రచన ఏమైనా ఉన్నదా లేక యీ పత్రికకు చందాకట్టి యీమె తెప్పించుకుంటున్నదా? చందా కట్టినట్లయితే వాళ్ళ యింటి అడ్రెసుకు తెప్పించుకోక స్కూలు అడ్రెసు కెందుకు తెప్పించుకుంటుంది? అని పలువిధాలుగా ఆలోచిస్తూ పై రేపర్ చింపి పత్రిక తీసి చూసింది. అందులో కుమారి నీల పేరుతో ఒక కథానిక ఉన్నది. వెంటనే ఆ కథ గూడా చదివింది. అది ప్రణయలేఖలను గురించి వ్రాసిన ఒక గాథ. ఆమెకు ఆశ్చర్యము కలిగింది. ఒక బాలిక అట్లా వ్రాస్తుందా అని కొంచెం సంశయం కలిగి నప్పటికీ కల్పనగదా ఎట్లాఉంటే నేమి తమ స్కూలు విద్యార్థిని ఒక కథ వ్రాయడము దానిని ఒక పత్రిక ప్రకటించడము ఆమెకు ఒక విధమైన సంతోషమునే కలిగించింది.

మేనేజరు ప్రభావతీదేవి చాలా నిశిత మైన మనిషి. ఆమెయెడ ఉపాధ్యాయినులకు విద్యార్థినులకు గూడ భయ మెక్కువ- చనువు తక్కువ. ఎప్పుడో గాని ఆమె పెదవిపై దరహాసరేఖ ఉదయించదు. ప్రతి విషయంలోను నిక్కచ్చిగా ఉండటము, నిర్మొగమాటంగా మాట్లాడటము ఆమె స్వభావం. అందువల్ల చొరవచేసి ఆమెతో మాట్లాడేవారు తక్కువ. ఆమె పల్కరిస్తే ఎవ్వరైనా పలుకుతారు. ఆమె యెవరి యేపనికీ అభినందించదు. అయినా ఆనాడు నీలాకుమారి వ్రాసిన కథ ఆమెకు సంతోషం కలిగించింది. ఆమెను అభినందించవలెననే అభిప్రాయం కలిగింది. ఆ పత్రికను తానే స్వయంగా నీలకు యివ్వవలెనని కుతూహలం గూడా కలిగింది. అది ఆమెకు యింకను మంచి మంచి కథలు వ్రాయడానికి ప్రోత్సాహకరం కాగలదని ఆమె ఉద్దేశ్యం.

ఆది గంటలకు బడికి రాగానే నీలను పిలుచుకొని రమ్మని స్కూలు నౌకరును పంపించింది ప్రభావతీదేవి. నీల యింకా బడిగంట కొట్టేసమయాన సహాధ్యాయినులతో ముచ్చటాడుతూ స్కూలు ఆవరణలో చెట్టుక్రింద నిలబడిఉన్నది. నౌకరు వెళ్ళి మేనేజరమ్మ గారు రమ్మంటున్నా రనగానే నీల ఒక్క మాటు బెదరినట్లై నెమ్మదిగా నౌకరువెంట వెళ్ళి మేనేజరమ్మగారికి నమస్కారం జేసి నిలబడ్డది. ప్రభావతీదేవి నీలను చూచి మందహాసం చేస్తూ "నీలా! ఇన్నాళ్లనుండీ నీవు చక్కగా పాటలే పాడగలవనుకుంటున్నాము. కథలు గూడా వ్రాయగలవే? నీవు వ్రాసిన కథ చదివాను బాగుంది" అంటూ పత్రిక నీల చేతిలో పెట్టింది.

మేనేజరమ్మగారివద్ద యెక్కువ మాట్లాడటం అలవాటులేని నీల ఆ మాటలకు తత్తరపడుతూ, తెలతెలబోయే ముఖంతో "నేనేమి కథ వ్రాశానండీ! ఏమీ వ్రాయలేదే" అన్నది. ఆ మాటకు మేనేజరమ్మ ఆశ్చర్యంతో ఆమెవంక పరిశీలనగా చూస్తూ "ఏమిటి నీవేమీ కథ వ్రాయలేదూ? అయితే నీ పేరుతో ఒక కథ యీ పత్రికలో ఉన్నదే. పైగా నీవు కథ వ్రాసినందుకు వారు పత్రిక గూడా పంపారుగదా. ఇంకా కథ నాది కాదంటా వేమి" అన్నది.

"నిజమేనండి నాకు కథలు వ్రాయడం చేతగాదండీ. 'పాటలైతే విసుగు లేకుండా నేర్చుకొని పాడతావు తెలుగు పాఠాలు చదవడానికి మాత్రం ఒళ్లు ఒంగదు.' అని ఎప్పుడో తెలుగు టీచరుగారు కోప్పడుతూనే ఉంటారు. నేను కథలు వ్రాయగలిగితే ఇంకేమీ? నాకు ఆమాత్రం తెలివా?" అన్నది నీల.

ఆ మాటలకు ప్రభావతీదేవి అడిలిపోయింది. సంభ్రమం, ఆశ్చర్యం, విచారం, విద్వేషం, అవమానం మొదలైన ఎన్నో భావాలు ఆమె మనసులో పెల్లుబికి ఆమెను కలచివేసినాయి. తన పాఠశాలలో తన బాలికలను తాను యెంతో జాగ్రత్తగా చూస్తున్నాననీ, తన బాలికలు ఎంతో మంచివాళ్లనీ, ఎంతో వినయ వివేక సంపత్తి గల్లవారనీ, ఆమె కెంతో నమ్మకం. అట్టి పరిస్థితుల్లో ఇది ఎట్లా సంభవించిందో ఆమె కొంచెమైనా ఊహించలేకపోయింది. "అయితే నీవీ కథను వ్రాయలేదన్నమాటేనా" అన్నది నీలవంక తీవ్రంగా చూస్తూ.

"నిజంగా దైవసాక్షిగా నేనా కథ వ్రాలేదండీ" అన్నది నీల నిశ్శంకంగా. అయితే ఈ పనిచేసిన వారెవ్వరు? అనుకుంటూ కొంతసేపు సాలోచనగా తల చేతితో పట్టుకొని ప్రభావతీదేవి అట్లాగే ఉండిపోయింది. ఇంతలో స్కూలుగంట ఠంగ్ ఠంగ్న వినిపించింది. "సరే నీలా! గంటకొట్టారు నీవు క్లాసుకుపో" అన్నది ప్రభావతీదేవి. నీల నెమ్మదిగా క్లాసుకు వెళ్లిపోయింది. ఆ రోజు ఆఫీసులో మేనేజరమ్మ క్లాసులో నీలాకుమారీ! అన్యమనస్కంగానే ఉన్నారు.

## 2

మధ్యాహ్నం ఒంటిగంట దాటింది. బడి వదిలే గంటకొట్టబోతున్నారు. పోస్టు జవాను వచ్చి మేనేజరమ్మగారికి వచ్చిన రిజిష్టర్లు వగైరా టపాయిచ్చి "కుమారి టి. యస్. నీల అనే అమ్మాయికి మనియార్డరు ఉన్నదండీ" అంటూ మనియార్డరుఫారం ఆమె చేతిలో పెట్టాడు. మనియార్డరుఫారంలో కూపను చదివి చూచునుగదా, అది పత్రిక వారు కథవ్రాసినందు నీలకుపంపిన పారితోషికము. ప్రభావతీదేవి ఒక్క క్షణం ఆలోచించింది; 'తీసుకోవడమా, త్రిప్పి వేయడమా' అని. పత్రికవారు యిందులో నిరపరాధులు. ఈ కథ యీమె వ్రాసినదికాదని వారికే మెరుక? వారి ఏర్పాటుప్రకారము రచయితల కిచ్చేపారితోషికము ఈమెకు పంపారు. ఏ విధంగానూ నీలరచయితగా పత్రికలో కెక్కింది గనుక దానిని త్రిప్పి


అమృతము వంటి

**అనంగప్రభాయాకుతి**

మందరమైన యౌవ్వనానికి. ప్రకాశవంతమైన తేజస్సుకు. ఉత్తమమైనది, ధాతువును గట్టిపరచి వృద్ధిచేయును. బలహీనత చెందిన నరములకు శక్తినీ, పటుత్వమును చేకూర్చును. సుఖమైన దాంపత్యజీవితమునకు ఉత్తరవాదముగలసంజీవి. 30 మాత్రలు రు. 10, 15 మాత్రలు రు. 5.

**మదనమంజరి ఫార్మసీ**

184, చైనాబజారు రోడు. మద్రాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్
నెల్లూరు- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్
ఇతర కేంద్రాలల్లో ఏజెంట్లుకావాలి

# ★ ప్రణయ లేఖలు ★

చేసి పత్రికవారిని ఆందోళన పెట్టడ మెందుకు? నీలనే తీసుకోమందామని జవాబును పంపి నీలను పిలిపించింది. ప్రభావతీదేవి మనియార్డరుఫారం నీలచేతికిచ్చి ఫలానిచోట్ల సంతకం చేయమని నీలను ఆజ్ఞాపించింది. నీల సంతకంచేసి మేనేజరమ్మగారికిచ్చింది. పోస్టు జవాను డబ్బు మేనేజరమ్మగారి చేతిలో బెట్టి ఫారంతీసుకొని కూపను చింపి యిచ్చివెళ్లిపోయినాడు. ప్రభావతీదేవి నీల వంకచూచి "నీలా! నీవు కథవ్రాసినందుకు పత్రికవారు నీకు బహుమానం పంపారు తీసుకో" అన్నది.

"ఆ కథ నేను వ్రాయలేదుకదండీ! నేను బహుమానం గూడా ఎట్లా తీసుకోనండీ" అన్నది లీల వేదనతో.

"ఆ సంగతి పత్రికవారి కేమి తెలుసు? వారి మర్యాద ప్రకారం వారు పంపారు. మళ్ళ త్రిప్పివేస్తే అదో గల్లంతుగదా. ఏమో కథ నీపేర ఉన్నది గదా. పారితోషికం నీ పేర వచ్చింది గదా. నీవే తీసుకో" అన్నది మేనేజరమ్మ.

"అమ్మా! నాకువద్దు నేనా డబ్బు మా యింటికి తీసుకుపోను. నీకే డబ్బు ఎక్కడి దని మావాళ్లు చంపివేస్తారు. అసలే మా నాన్నగారు వద్దంటున్నకొద్దీ ఈ ఒక్క సంవత్సరమే గదా అని పట్టుపట్టి ఏడ్చి ఒప్పించి చదువుతున్నాను. ఈ డబ్బుచూస్తే ఏమంటారో? నాకు వద్దువద్ద"ని నీల భయంతో వణుకుతూ బొటబొట కన్నీరు కార్చింది. ప్రభావతి హృదయం కరుణతో ఆర్ద్రమైంది. ఆడపిల్లలు ఎంత కష్టపడి చదువుకుంటున్నారని తల్లడపడిపోయింది. కొందరు మగపిల్లల ప్రవృత్తి యెంత నీచాతి నీచమై పోతున్నదని చింతించింది. ఆమె గాంభీర్యమంతా పోయి ఆమెలో నిగూఢమైన స్త్రీ సహజమైన మాతృహృదయమూ వాత్సల్యమూ పైకివచ్చింది. ఉబికివస్తున్న కన్నీళ్ళను తుడుచుకుంటూ చివాలున కుర్చీ మీదనుండి లేచి నీలను పొదివిపట్టుకొని ఆమె కన్నీళ్ళు తన పైటచెఱగుతో అద్ది ముఖం తుడిచి తల నిమిరి వెన్ను తడుముతూ "నీలా! ఏడవబోకు ఈ పైకం నీవు ఇంటికి తీసుకపోవద్దులే ఈ పైకం మన స్కూలు ప్రైజుల ఫండుకు జమకట్టి వేస్తానులే. నీవు యింటికిపో, సాయంత్రం బడి వదలగానే మాయింటికి ఒకమాటు రా" అని బుజ్జగించి పంపింది. కన్నీళ్లు తుడుచుకుంటూ నీల యింటికి వెళ్లిపోయింది.

## 3

ప్రభావతీ దేవి మహాసంక్షోభంతో తుకతుకలాడిపోతున్నది. కొంసేపు విశ్రాంతి తీసుకుందామని యింటికి పోయిందే కాని మనసు మనసులో లేదు. కొంసేపు పచారు చేస్తున్నది. కొంసేపు పడకకుర్చీలో కూర్చున్నది. కొంసేపు పేపరు చదువుదామని ప్రయత్నించింది. కాని దేనికీ మనసు పాలుబోలేదు. నీలకు గల్గిన వంచన తనకు కలిగినట్టుగానే ఆమె మనసు పరితాపపడిపోతున్నది. తానింత జాగ్రత్తగా ఉండగా తన స్కూలులో తన స్కూలు విద్యార్థిని కింత పరాభవం జరగడమేమిటి? నీల యీ కథను వ్రాయలేదని గట్టిగా చెప్పుతున్నదే? ఆ పిల్ల దుఃఖం చూచినా, అమాయకత్వం చూచినా ఆమె వ్రాయలేదని రూఢిగా తోస్తున్నదే! అయితే యిది వ్రాసినదెవరు? ఇలా కథ వ్రాసి ఈ అమాయక బాలిక పేరుపెట్టడాని కారణమేమిటి? నీలమీద ఎవరికైనా విరోధమున్నదా? లేక అభిమానమున్నదా? ఇది గట్టిగా విచారించాలె, అనుకున్నది. కాఫీనీళ్ళు గొంతులో పోసుకొని స్కూలుకు వెళ్ళింది. తెలుగు టీచరును పిలిచి "నీలకు ఏమైనా కథలు వ్రాయడం వచ్చునా" అని అడిగింది. "కథలే! తెలుగు కాంపోజిషన్ వ్రాయడం వచ్చునా? ఆ అమ్మాయి పాటలు పద్యాలు సంగీతం వీటిమీద ఉన్న అభ్యాస తెలుగుమీద లేదు. వస్తుతః తెలివైనదే, కాని యీ భావగీతాలు ... గీతాలు నేర్చుకోవడంలో పడి ... ఉపేక్ష చేస్తున్నది. ఈమధ్య సంగీతం ... ఫస్టు ప్రైజు వచ్చిన తరువాత ఆ గొడవ ... యెక్కువైంది" అన్నది తెలుగు టీచర్.

నీల చిన్నక్లాసుల దగ్గరనుంచీ తమ ... శాలలోనే చదువుతున్నది. ఆ అమ్మాయి మంచిది. తెలివిగలది. చక్కగా ... తుంది. ఇంతవరకు ఏ ఉపాధ్యాయినీ ... మీద యెట్టి దోషారోపణ చేయలేదు. సౌశీల్యంగల నీలమీద చనువు తీ... ఇట్టి కథను వ్రాసి అందులోను ప్రణ... లకు సంబంధించిన కథను వ్రాసి ప... పంపినవారెవ్వరైయుంటారు? ఈ ... ఇంకా తఱచి తఱచి ఏకాంతంగా ... తేనేగాని నిజం బయటపడదని ప్ర... దేవి నిశ్చయించింది. బడి వదలగానే ... పిలుచుకొని యింటికి వచ్చింది. ... తన గదిలో కూర్చుండి నీలను తనకు ... సన్నిహితంగా ఒక స్టూలుమీద ... బెట్టుకున్నది. "నీలా! నిజం చె... స్కూలు విద్యార్థినులలోగాని ... గాని విరోధమున్నదా? నిస్... యీర్ష్యపడేవారెవరైనా ఉన్నా... మొగపిల్లవాడైనా నిన్నెప్పుడైనా ... శన చేసే సందర్భం కలిగిందా? ... చాలు లేకుండా నాతో చెప్పు. తల్లివంటిదానిని, యీ విషయం ... లోనే త్రుంచివేయకపోతే నీ ... ప్రమాదం వస్తుంది. స్కూలుకు ... వస్తుంది కనుక దాపరికము లేకుండా ...





చర్మపుబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

ది సౌత్ ఇండియన్


మాన్యు ఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి.



అని గ్రుచ్చి గ్రుచ్చి అడిగింది.

"మా క్లాసులో కనకవల్లికి నేనంటే చాలా అసూయండీ. సంగీతంలో నాకు ఫస్టు ప్రైజు వచ్చింది మొదలు నన్ను చూచి మరీ యీర్ష్యపడిపోతున్నది" అన్నది నీల.

"ఈర్ష్యపడి ఏమిచేస్తున్నది?"

"టీచర్లందరికీ నామీద అభిమానమనీ నావలె ఆశ్రయించి ప్రైజులు పొందడం తనకు చేతగాదనీ, అభిమానించే వాళ్ళుంటే తనకూ ప్రైజువచ్చేదే అనీ ఏమిటేమిటో అంటూ ఉంటుంది. ఒకనాడు తానే వచ్చి ప్రైజు పుస్తకం ఒకమాటు యివ్వమని తీసుకు వెళ్ళింది."

"అది వెంటనే యిచ్చిందా?"

"అడగంగా అడగంగా వారంరోజులకు తెచ్చియిచ్చింది. ఇస్తూ ఎక్కడైనా చినిగిందేమో చూచుకో" అని చెప్పిపోయింది. నేను పుస్తకం విప్పిచూచాను. దానిలో ఒక ఉత్తరం ఉన్నది."

"అందులో ఏమివ్రాసి ఉన్నది?"

"ప్రియమైన నీలా! మీ యాన్యుయల్ సెలిబ్రేషన్ నాడు నీవు పాడిన పాటలు విని ముగ్ధుడనైపోయినాను. ఆనాడే నా మనస్సు నీవశమైంది. నాకు సంగీతమంటేనూ లైట్ సాంగ్స్ అంటేనూ ఎంతో ప్రేమ. శ్రావ్యమైన నీపాట వినడానికి నాకు అవకాశం యివ్వవలసింది. నీవు యెక్కడికి రమ్మంటే అక్కడికే వస్తాను అంటూ ఇట్లా యేమేమో వ్రాశాడు. ఆ ఉత్తరం చూస్తే నాకు ఒళ్ళు ఝల్లుమన్నది. వెంటనే కనకవల్లి దగ్గిరకు పోయి యీ ఉత్తరమేమిటి? నా పుస్తకంలో ఉన్నది. నా పుస్తకం ఎవరికిచ్చావన్నాను. నాకేమి తెలుసు నీవే యెప్పుడైనా ఆ పుస్తకంలో పెట్టుకున్నావేమో అన్నది. ఛీ! నా కటువంటి ఉత్తరా లెక్కడివి? నీవే నా పుస్తకం తీసుకుపోయి ఎవరికో యిచ్చి ఇట్లాంటివి వ్రాయించి అందులో పెట్టి తెచ్చియిచ్చావన్నాను. కనకవల్లి కోపంతో మరింత రెచ్చిపోయి పోట్లాడింది. అంతే యింటికివచ్చాను. నాకు మారుతల్లి. నా కష్టం యెవరితో చెప్పుకుంటాను. లోలోపల కుమిలి యేడుస్తూ ఊరుకున్నాను. అప్పటినుంచి నేను కనకవల్లితో మాట్లాడటం లేదు. అప్పుడప్పుడు యిటువంటి ఉత్తరాలు నా గదిలో పడి ఉంటున్నాయి. అవి చింపిపారవేస్తూ కాలక్షేపం చేస్తున్నాను."

"ఆ ఉత్తరాల క్రింద సంతకం ఉంటుందా?"

"సినీమా పిచ్చివాడనీ, నీ పాదదాసుడనీ, సినిమా ప్రియుడనీ ఏమేమో వ్రాస్తాడు—"

"వాడి కెప్పుడైనా జబాబు వ్రాశావా?"

"వాడు దానిలో జబాబువ్రాయడానికి అడ్రెసు వ్రాసిన కవరు పెట్టినా నేను జబాబు వ్రాయకుండా అవి చింపివేస్తూ వచ్చాను."

"అయితే ఆ కవరుమీద సరైన అడ్రసే ఉండాలిగా! ఏమి వ్రాసి ఉన్నది?"

"యస్. బి. రాజు అని ఉన్నది. నేను నా అభిప్రాయం తెలిపితే మానుతాడేమోనని ఒక్కమాటు మాత్రం 'నీ వెవరో నాకు తెలియదు. నేను నీకు చెల్లెలివంటిదానిని నాయందు దయ ఉంటే నాకిటువంటి ఉత్తరాలు వ్రాయవద్దు' అని వ్రాశాను. కాని తక్కిన కవర్లు చింపివేశాను."

"దానికి జబాబు వచ్చిందా?"

"వచ్చింది కాని మళ్ళీ యెప్పటి గోలే కాని దానిలోమాత్రం 'భద్రి' అని సంతకం ఉన్నది."

"ఊహూఁ ఏమిటి? 'భద్రి' అని ఉన్నదా? పెయింటర్ భద్రిగాడు కాదు గదా?"

"ఏమో నాకు తెలియదండీ."

"కవర్లమీద యస్. బి. రాజు అని వ్రాశాడన్నావు కాదు?"

"అవును."

"ఇకనేమి! వాడి పేరు భద్రిరాజు. వాడిని అందరం 'భద్రి' 'భద్రి' అనే అంటాము. ఇంకా ఎందుకు? దొరికిపోయినాడు దొంగ. అయితే వాడి నెప్పుడైనా చూచావా?"

"ఉమ్మివేయడానికైనా వాడి ముఖం చూడటం నా కిష్టంలేదు."

"అస లెక్కడైనా తటస్థపడ్డాడా?"

"ఒకమాటు దేవాలయానికి వెళ్ళాను. అక్కడ కొందరు రౌడీలున్నారు. వాళ్ళు నన్ను చూచి అరవడం మొదలుపెట్టారు. అక్కడ కనకవల్లిగూడా ఉన్నది. అందరు పకపక నవ్వడం, అట్లా అనడం, నా ఒళ్ళు మండిపోయి నావంటి తల్లి తోడు లేదా అని తిట్టాను. ఏమీ ఎరగనిదానిలాగా కనకవల్లి వచ్చి వాళ్ళ గోలకేమి ఇంటికి పోదాం రావోయి అన్నది. ఒకవంక అల్లరి చేయిస్తూ ఏమీ ఎరగని నంగనాచిలాగా పిలవవచ్చావని కోపించి ఇంటికి వచ్చేశాను అమ్మా!—"

"ఏమి నీలా?"

"నిజానికి వాడే ఈ కథ వ్రాసి నా పేర పెట్టాడేమోనండీ!"

"సందేహ మేమిటి వాడి పనే నీలా. ఇంత రభస జరుగుతుంటే నా కెందుకు చెప్పలేదు."





ఆదగ్గును అణచండి ఆ గొంతు పుండును ఉపశమింప జేసి మాన్పండి

పెప్స టేబ్లెట్లు గొంతు, రొమ్ము బాధోపశమన, విశారక సారముల కలవి. మీరు పెప్సను చప్పరించునపుడు ఈ సారములు ఆవిరి అయి, మీ శ్వాసద్వారా గొంతుకలోనికి, శ్వాసమార్గం, శ్వాసకోశాలలోనికి కొనిపోబడుతాయి. ఇలా అవి సరాసరి మిమ్ము బాధించే భాగాలను చేరుకుంటాయి. అందుకే పెప్స అంత శక్తివంతమై, జగద్విఖ్యాతి గాంచినవి. పెప్స దగ్గులను అణచివేస్తాయి. గొంతుపుండు బాధను ఉపశమింపజేస్తాయి. మీ శ్వాసకోశాలను రక్షిస్తాయి. కఫమును కోసివేసి, శ్వాసబాధను పోగొట్టుతాయి. ఇన్ఫ్లుయేంజా. బ్రోంకైటిస్ చికిత్సకు ఇవి అమోఘమైనవి.

పెప్స సేవించండి.

PEPS



జగద్విఖ్యాతి గాంచిన గొంతు, రొమ్ము టేబ్లెట్లు మందు లమ్మేవారి అందరివద్దా లభిస్తాయి.

మద్రాసు సోల్ ఏజెంట్లు: దాదా & కంపెనీ, పార్కుటౌన్, మద్రాసు 8.

"ఇలాగా భయంచేత చెప్పలేదు. నాలో నేనే ఏడుస్తున్నాను—"

"సరే వాడు వ్రాసిన ఉత్తరం గాని అడెడు వ్రాసిన కవరు గాని ఏ ఒకటి రెండున్నా నాకు తీసుకవచ్చి ఇవ్వు. ప్రొద్దు కూకింది. ఇంటికి పో" అన్నది మేనేజరమ్మ. నీల వెళ్లిపోయింది.

## 4

మరునాడు నీల రెండు ఉత్తరాలు, ఒక కవరు మేనేజరమ్మగారికి తెచ్చియిచ్చింది.


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట **అతిమూత్రవ్యాధిఅంటారు.(Diabetes)** ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటంవల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

**50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు**

**ప్యాకింగు పోస్టేజి ఉచితము**

**వీనస్ రిసెర్చి లేబరేటరీ,**

**పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)**







# ★ ప్రణయలేఖలు ★

ఆ ఉత్తరాలు వ్రాసిన దస్తూరి, పై విలాసపు కవరు చూచిన తరువాత ఆమె సంశయాలు పూర్తిగా తొలగిపోయినాయి. వాడు తమ యింట్లో వడ్రంగం పనిచేసే గుర్రాజు కొడుకు భద్రిరాజు. వాడీమధ్య స్కూలు బిల్డింగు తలుపులకు, కిటికీలకు, అల్మారాలకు, డాబా కడ్డీలకు రంగులు వేశాడు. ఆ రోజుల్లో స్కూలు వార్షికోత్సవం నిమిత్తం బాలికలు నాటకాలకు డ్యాన్సులకు రిహార్సలు చేస్తూ ఉండేవాళ్ళు. డ్యాన్సులు, కోలాటాలు, నాటికలు, ఏవి జరిగినా ప్రతిదానికి నీల పాటపాడుతూ ఉండేది. ఆమె శ్రావ్యమైన కంఠం ఎంతో ఆనందదాయకంగా ప్రతివారికీ వినిపిస్తూ ఉండేది. రంగులు వేస్తూ భద్రిగాడు కూడా విని ఉంటాడు. ఇకనేమి పిశాచంలాగా వెంటబడ్డాడు కాబోలు. వీడికి ఎంత దుర్బుద్ధి పుట్టింది! దీనికి కనకవల్లి మద్దతా! ఈ కనకానికి యింత వోర్వలేనితనం యెందుకు? తాను చక్కగా డ్యాన్సు చేస్తుందిగదా! నీల యెప్పుడైనా ఈర్ష్యపడ్డదా! పైగా తన డ్యాన్సుకుగూడా నీలే పాటపాడుతుంది గదా. ఆ కృతజ్ఞతైనా లేకుండా కనకవల్లి ఇంత అసహ్యంగా ప్రవర్తిస్తుందా! చదువుకున్న పిల్లలుగూడా ఇటువంటి అవగుణాలు కలవాళ్లైతే చదువుకున్న ప్రయోజన మేమిటి? పాపం నీలకు తల్లిలేదు సరిగదా మారుతల్లి ఉన్నది. కొత్త తప్పువస్తే గంపంత చేస్తుందే గాని ఆవిడ యీ పిల్లను ఎందుకు రక్షిస్తుంది? తండ్రి అసాధ్యుడు, పెళ్లాం మాటలు విని నీలను ఎంతైనా నిరాదరిస్తాడు. అండదండ లేకుండా ఈవిధమైన కష్టంలో ఉండబట్టే నీల ఎవరికీ ఏమీ చెప్పక లోలోపల కుమిలిపోతున్నది. కనుక తానే తల్లివలె నీలను కాపాడవలెనని ప్రభావతీదేవికి తోచింది. పైగా యిది అత్యంత నిగూఢంగా జరగవలెనని గూడా నిశ్చయించుకున్నది. మరునాడు సాయంత్రం కనకవల్లిని తన యింటికే పిలిపించింది మేనేజరమ్మ. నిన్న నీల విషయంలో యెంత కరుణార్ద్ర హృదయంతో ఉన్నదో యీనాడు కనకవల్లి విషయంలో అంత రూక్షంగా ఉన్నది ప్రభావతీదేవి వైఖరి. కోపంగాఉంటే సాధువుగా మాట్లాడటం ఆమెకు చేతగాదు. ఆమె కనకవల్లిని చూడగానే పట్టరాని కోపంతో తీక్ష్ణంగా చూస్తూ "కనకవల్లీ! నిన్ను స్కూలులోనుంచి డిస్మిస్ చేయవలె ననుకుంటున్నా"నన్నది, కఠినంగా. కనకవల్లికి నిలుచున్న పాళంగా తలపై పిడుగు పడినట్లైంది. ఎందుకు? నేనేమి తప్పుచేశానన్న మాటలుగూడా పలుకలేకపోయింది. తనువు ఆపాదమస్తకం కంపించిపోతున్నది. కనులవెంట జోరీపాతంగా నీళ్ళు కారుతున్నాయి. గట్టిగా యేడ్పు ఆపుకున్నా ఆగకుండా పైకివస్తూ ఉంటే పమిటకొంగు నోట్లో క్రుక్కుకొని అట్లాగే నిలబడిపోయింది.

"నీలంటే నీ కెందుకంత వోర్వలేనితనం" అన్నది మళ్ళీ ప్రభావతీదేవి.

"నాకేం వోర్వలేనితనం లేద"న్నది కనకవల్లి; జబాబు చెప్పకపోతే ఏమనుకుంటుందో నని.

"వోర్వలేనితనం లేకపోతే ఆ అమ్మాయికి ప్రైజు వచ్చిన పుస్తకం తీసుకపోయి యెవడికో యెందుకిచ్చావు?"

"ఎవడికీ యివ్వలేదు. మా అన్నయ్య చూస్తానంటే తీసుకపోయి యిచ్చాను."

"అత నెవరికిచ్చాడు?"

"ఎవ్వరికీ యివ్వలేదు."

"అబద్ధాలు ఘాటుగా మాట్లాడేటట్లున్నావే? ఎవడికీ యివ్వకపోతే ఎవడో వ్రాసిన ఉత్తరాలు ఆ పుస్తకంలోకి ఎట్లా వచ్చాయి?"

"ఏమో"

"ఏమో గీమో అంటే వీల్లేదు. నిజం ఒప్పుకోకపోతే నీవు మా స్కూలునుంచి వెళ్లవలసిందే. నీవంటి పిల్లలు మా బడిలో ఉండతగరు. బడికి నాకూగూడా అప్రతిష్ఠ వస్తుంది."

"నేనేమి చేశానండి?"

"నాటి విద్యార్థిని అవమానపరచటమే కాకుండా నీ అవమానం ఒకటేనా? యస్. యస్. యల్. సి. చదువుతున్నావు ఆమాత్రం బుద్ధి లేదూ? నీవూ నీ అన్నా కలిసి నీలను నమ్మించి ప్రైజు పుస్తకం తీసుకపోయి వాడికిచ్చి వాడిచేత ఉత్తరాలు వ్రాయించి ఆ పుస్తకంలో పెట్టి ఆ అమ్మాయికిస్తారా? నా కన్నీ తెలిసిపోయినాయి ఈ విషయంలో నీవు తప్పు ఒప్పుకొని క్షమాపణ కోరితీరాలె. పో. పోయి మీ అన్నతో ఆలోచించుకో. నా స్కూలు గౌరవము నా విద్యార్థినుల గౌరవము కాపాడుకోవడం నా ధర్మం. తాను కథ వ్రాసి ఏమీ ఎరుగని ఒక అమాయక బాలిక పేరుపెట్టి పత్రికలో ప్రకటిస్తాడా? దానికి నీవు తోడ్పడుతావా? సినిమాలు చూచి నాటకాలు చూచీ, పిచ్చిపిచ్చి పుస్తకాలు పత్రికలూ చదివీ మీరు భ్రష్టులైపోతున్నారు. ప్రేమలు ప్రణయాలు కథల్లో, కావ్యాల్లో, పాటల్లో, మాటల్లో యిరికించి ప్రజల నైతిక పతనానికి దారితీస్తున్న రచయితలు సంఘానికి ఎంతైనా అపకారులు. వారివల్ల

ఘమే గాదు దేశమే నాశమైపోతున్నది. నేను ఈ పాఠశాల వ్యవస్థాపకురాలిని; పోషకురాలిని గూడా. నా సొంత ధనము ప్రభుత్వపు గ్రాంటు తప్ప ఇతరుల సొమ్ము దీనిలో చిల్లిగవ్వ లేదు. నా పాఠశాలలో చదివిన బాలికలు విద్యాబుద్ధులు నేర్చి ఉత్తమ స్త్రీలు కావాలెనని నా ఆకాంక్ష. నీవంటి పనికిమాలిన పిల్లలు నా పాఠశాల్లో ఉంటే నా ఆశయానికే విఘాతం వస్తుంది. ఇది నేను సహించను. వెళ్లు. నీ భవిష్యత్తు చూచుకో పో" అన్నది ప్రభావతీదేవి. ఆ భయంకరమైన ఆకారము ఆ నిశితమైన మాటలు కనకవల్లిని దద్దరిల్ల చేసినాయి. అది కాదు యిది అని చెప్పడానికి ఆమెకు సాహసం లేకపోయింది. అట్లాగే క్రింద చూస్తూ నిలబడిపోయింది. "ఎందుకు నిలబడతావు యింటికి పో" అన్నది మళ్లీ తీవ్రంగా ప్రభావతీదేవి. పెద్దపులి బోను లోంచి యివతలపడ్డ మేకపిల్లలాగా దడ దడపడ్డది. లాడుతూ కనకవల్లి ఆమె యెదుటినుండి తప్పుకొని నెమ్మదిగా యింటికి పోయింది.

## 5


మరునాడు మేనేజరమ్మగారు పిలిపించినందువల్ల భద్రిగాడి తండ్రి గుర్రాజు వచ్చి అమ్మగారి దర్శనంచేసుకున్నాడు. గుర్రాజు ఎంతకాలంనుంచో వాళ్లి యింట్లో విశ్వాసపాత్రుడైన పనివాడు. వాళ్లి యింట్లో ఒక్క కొయ్యపిడి చెక్కవలెనన్నా అతనే రావాలె. వాళ్లి యింటిపనులేమి స్కూలు బిల్డింగు పనులేమి అన్నీ అతని మేస్త్రీతనంక్రింద జరిగినవే. వారివల్ల అతను ఎన్ని వేల సొమ్ము తిన్నాడో అతని కెరుక; ఆ పరమేశ్వరుని కెరుక. వారి ఆదరణ లాటకుండానె అతని వయస్సు బాల్య యౌవన కౌమారాలు దాటి వార్ధక్యంలో

'ఏమయ్యా! గుర్రాజూ' అంటే 'ఏమండీ అమ్మాయిగా'రంటూ వచ్చేవాడు.

'మావాడు పెయింటింగ్ నేర్చుకున్నాడు. తమ స్కూలు బిల్డింగు పెయింటింగ్ పనులు మా వాడికిప్పించమ'ని గుర్రాజు వచ్చి అడిగితే అతనిపై ఉంటే అభిమానంవల్ల సరేనని యిచ్చింది, ప్రభావతీదేవి. రంగులు పూసుకునేవాడు యింతటి రసికుడౌతాడని ఆమె ఊహించలేదు. వాడి లుంగీకట్టు, జూలుజుట్టు, సిగరెట్టు, పొడుగు లాల్చీ కొంచెం అనుమానం కలిగిస్తున్నా, ఏదో చిన్నతనపు హుషారులో ఉన్నాడన్న ఉద్దేశంతోనూ, మనవద్ద ఏమి చేస్తాడులే అన్న ధైర్యంతోనూ గుర్రాజు ప్రస్తుతం వార్ధక్యంవల్ల అనుభవిస్తున్న పేదతనాన్ని బట్టీ వానికి పని యిచ్చింది.

గుర్రాజువచ్చి "అమ్మా ఎందుకో పిలి


వేళలయందును తీవ్రంగా పనిచేస్తుంది



ఇందుకు కారణం


1 అనాసిన్ శాస్త్రీకంగా తయారింప బడినది. ఇందులో నాలుగు ఔషధములు కలసియున్నవి. అవి, క్వినైన్, కఫీన్, ఫినాసిటిన్, మరియు అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్.

2 అనాసిన్ వైద్యశాస్త్రరీత్యా లేదా పమ్మేళన శక్తి చేతనే వరాలకేంద్రములలో పనిచేసి మిమ్ములను బాధనుండి త్వరితంగ విడుదలచేయును.

3 అనాసిన్ డాక్టరు యిచ్చిన మందువలె పనిచేయును!

4 అనాసిన్ త్వరితంగాను, నిరపాయంగాను, ఖండితంగాను, బాధనుండి, తలనొప్పి, జలుబు, జ్వరం, దంతపు పోట్లు కండరములనొప్పి, వాయువు నొప్పులు మొదలగు బాధలనుండి తప్పించును.



ఎల్లప్పుడును
అనాసిన్
బిళ్లలే
కావలేననికోరండి

8 మాత్రలుగల పాకెట్లలందును. మరియు 32 మాత్రలుగల అవహరించలేని డబ్బాలందును దొరకును.

## నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి, బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.
కె. వి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.



## అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్ల లాగుట, మనస్తిమితము లేకపోవుట, విదపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.
సీసా రు. 3/- వి. పి. రు. 1/-
ఇండియన్ మెడిసన్ హౌస్
లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2.)



## వైబ్రో




సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమగు సంతానమును కలుగజేయును.
అన్నిషాపుల్లదొరకును సీసా 2/8

**కృష్ణాలేబరేటరి, బెజవాడ**


# ★ ప్రణయ లేఖలు ★

పించార"న్నాడు. ప్రభావతీదేవి మనస్సు చాలా వేండ్రంగా ఉన్నది. ఆపుకుందామన్నా ఆ ఉడుకు ఆగటంలేదు. అందువల్ల కుశలప్రశ్నలు తప్పించి "గుర్రాజూ నీ కొడుకు ఏమి చదువుకున్నా డేమిట"న్నది సూటిగా.

"పది క్లాసులుదాకా చదివాడు కొదండి" అన్నాడు అతను.

"కథలు అవీ వ్రాయడం, కవిత్వం చెప్పడం వచ్చునా ఏమిటి?"

"ఈమధ్య మన కుర్రబ్బాయిల సావాసాన సాహిత్య సంఘంలో చేరి పుస్తకాలు పత్రికలు చదవడమూ నాటకాలవీ ఆడటమూ మొదలుపెట్టినాక కొస్త రాయడము అదీ బాగా నేర్చుకున్నాడు లెండి. రంగుల పని లేకపోతే వాడి కెప్పుడు సదవడం రాయడం తప్పితే మరో ధ్యాన్నం లేదండి. ఏదో వాడికి నేను చెప్పిన సదువెంత? వాడి తెలివినిబట్టి వాడే వృద్ధిచేసుకుంటున్నాడు."

"చదువుకుంటే వ్రాసుకుంటే మంచిదే కాని తన పాండిత్యమంతా మామీద పట్టించాడు గదా వెధవ సన్నాసి" అన్నది ప్రభావతీదేవి కొంచెం కోపంగా.

గుర్రాజు ఆమాటలకు చకితుడై "అమ్మాయిగారు అదేమిటి అట్లా సెలవిస్తున్నారు? వాడి చదువెంత వాడెంత కుర్రకుంక తమమీద పట్టించడ మేమి"టన్నాడు బెదురుగా చూస్తూ.

"అవునయ్యా, నేను కుర్రకుంక అనే అనుకున్నాను. నీవు పెద్దవాడవైనావు. మునుపటివలె పనిచేయలేకుండా ఉన్నావు. ఈ పేదతనంలో నీకు కొంచెం సహాయం చేసినట్టుగా ఉంటుందనే మీవాడికి రంగుల పని నీవు అడగంగానే యిచ్చాను. ఇచ్చినందుకు ఇంట్లోతిని యింటివాసాలు లెక్కపెట్టినన్న సామ్యంగా చేశాడు."

"ఏమమ్మా! ఏం చేశాడు? రంగులు బాగా వేయలేదా?"

"రంగు లెట్లాగున్నా ఏడవనీ. బడిలో పిల్లలమీద మొదలెట్టాడుగదా తనప్రతాపం"

గుర్రాజు గడగడలాడిపోయి చేతులు నలుపుకుంటూ "ఏమిచేశాడమ్మ పిల్లలను?" అన్నాడు.

"ఏం జెప్పను గుర్రాజూ. నీవూ ఉన్నావు మాయింట్లో, ఎన్నాళ్ళనుంచో పనులుచేస్తూ. తాతవో తండ్రివో అనుకుంటాం నిన్ను."

"అవును తల్లీ! తమరంటే నాకు మా పెద్దమ్మాయే అనుకుంటాను, అంతే. ఈ వెధవేమి చేశాడమ్మా?"

"ఏమిచేయడ మేమిటి బడిలో చదివే ఆడపిల్లలకు ఉత్తరాలు వ్రాయడము. వాళ్ళ పేరుపెట్టి కథలు వ్రాసి పత్రికలకు పంపడము. వాళ్లు కనపడ్డచోటల్లా వెక్కిరింతలు వేళాకోళాలు ఒకటా వాడిపనులు"

"పని ఉన్నప్పుడు పని. లేకపోతే వ్రాసుకోడమో చదువుకోడమో, ఇతర జోక్యాలకు పోడే?"

"నేను అబద్ధం చెప్పతానయ్యా! నీవూ అట్లానే అనుకున్నావు, నేనూ అట్లాగే అనుకొని స్కూలు ఆవరణలో అడుగుపెట్టనిచ్చాను. ఇప్పుడు వానికి దుర్బుద్ధిపుట్టింది. వీడి మూలంగా గౌరవకుటుంబానికి చెందిన ఒక పిల్ల రచ్చను పడ్డది."

"ఆఁ ఆఁ అంతపని చేశాడా" అంటూ మూర్ఛపోయేటంతగా అయిపోయినాడు గుర్రాజు. ఒళ్లంతా ముచ్చెమటలు పోశాయి. నిలవలేక కూలపడ్డాడు. "అమ్మా! మావాడే! ఇంతపని చేశాడమ్మా" అన్నాడు దీనంగా.

"అవునయ్యా! వాడు ఆ అమ్మాయి వ్రాసిన కథలు ఉత్తరాలు ఉన్నాయి. నేను మా హెడ్మిస్ట్రెస్సు తలుచుకుంటే చాలు జైలుకు పోతాడు సన్నాసి."

"అమ్మా! అమ్మా! అంత పని చేయకండి ఈ పెద్దతనంలో వాడిమీదనే సంసారం నడుస్తున్నది. నలుగురాడుపిల్లలకు పెండ్లిండ్లు పేరంటాలు చేసి దివాలైపోయి ఈ ఒక్క సన్నాసిమీద ఆధారపడి బ్రతుకుతున్నా. వాడిని జైలుకు పంపితే నేనూ మా ముసలిదీ మీ వాకిట్లో ప్రాణాలు విడవాలసిందే."

"నీమీద దాక్షిణ్యంచేత వాడి నెట్లా వదిలిపెట్టను? వాడి పాపఫలం వాడు అనుభవించవలసిందే. మరి యిటువంటి దుర్మార్గుడు కడుపున పుట్టినప్పుడు మీకు మాత్రం కష్టాలెట్లా తప్పుతాయి?"

"అమ్మా! అమ్మా! పెద్దముండా కొడుకును. మొదటినుంచీ మీ పాదాలవద్ద బ్రతికాను. వాణ్ణి గట్టిగా మందలిస్తాను. మీ పాదాలవద్ద తెచ్చి పడవేస్తాను. క్షమాపణ కోరిపిస్తాను. నాటకాలు సినిమాలు మా కొంప తీసినాయి. ఇవ్వాళ ఊళ్ళో లేడు, రేపు తమవద్దకు తీసుకువస్తా. వ్రాశాడో లేదో తమరే కనుక్కుందురుగాని. తొందరపడి ఏమి చేయకండి" అని పాదాలచెంత బడి ఏడ్చాడు గుర్రాజు.

"చేశాడూ లేదూ అని అనుమానం లేదు. వాడు రంగులు వేసినప్పుడు డబ్బు ఇచ్చినప్పుడల్లా వ్రాసిన రసీదులు నావద్ద ఉన్నాయిగా. ఆ రసీదుల దస్తూరీ వాడి ఉత్తరాల దస్తూరీ ఒక్కవిధంగా ఉన్నది. అది అంతా యెందుకు, వాడు ఆ ఉత్తరాల్లో వ్రాసిపెట్టిన కవరుపై అడ్రెసే చెప్పుతున్నదిగా, వాడు వ్రాసినట్టూ. ముమ్మాటికి అది వాడి పనే. వాడికి తగినవిధంగా బుద్ధిచెప్పక తప్పదు

నీమీాద జాలిపడి వాడిని వదలడానికి వీలు లేదు. నిప్పుతో చెలగాటం ఆడుతున్నావని వాడికి తెలియడంలేదు. ఈ వెధవ యిట్లాంటి వాడని తెలిస్తే యీ ఊళ్లో వీడికి పుట్టగతు లుండవు, ఒక్కరూ పని యివ్వరు. ఒక్కరూ, వాకిట్లోకి రానివ్వరు. రంగుల పనులంటే గొప్పగొప్ప యిళ్లవాళ్లు చేయించే పనిగదా. వాళ్ళు వీడి కెట్లా పనియిస్తారు? ఎట్లాగూ వీడు నీకు అక్కరకురాడు. పోనీ నాలుగేళ్లు ఖైదులో ఉండివస్తే బుద్ధి వస్తుంది."

ఆ మాటలకు ముసిలివాడు బొత్తిగా చాప చుట్టుగా పడిపోయినాడు. వాడి ప్రాణం అక్కడే పోతుందేమో అనిపించింది, ప్రభావతీదేవికి. "సరే దైవవిధి ఎట్లావుంటే అట్లా అవుతుంది. దైవం చేసేదానికి నీవూ ఏమీ చేసేదిలేదు నేను ఏమీచేసేదిలేదు. ఇంటికి పో" అని ప్రభావతీదేవి అక్కడినుంచి వెళ్లిపోయింది.

గుర్రాజు కాసేపు పొర్లిపొర్లి యేడ్చి దడదడలాడుతూ యింటికిపోయినాడు. భార్య గౌరమ్మ పెనిమిటి వాలకం చూచి భయపడి "ఏమిటి యిట్లాఉన్నావ"ని అడిగింది. "ఏం జెప్పేది? భద్రిగాడు మన కొంపతీశాడ"ని భోరున యేడుస్తూ జరిగిన సంగతంతా చెప్పాడు. ఆమాటలు విని గౌరమ్మకూడా తలకొట్టుకొని యేడ్వటం మొదలుపెట్టింది. నలుగు రాడుపిల్లలతర్వాత పుట్టినవాడు. ఎంత గారాబంగానో పెంచారు. వాడు ఏమైపోతాడో అని ఒకటీ, అమ్మా! కూటికి యిబ్బందిగా ఉన్నదంటే పని లెక్క చూచుకోకుండా పదిరూపాయలు చేతిలో పెట్టే ధర్మాత్ములువారు, తాత తండ్రుల కాలంనుంచి వారి అండను బ్రతుకుతుంటిమే, ఆ అండ కాస్తాపోయెనే అని ఒకటీ, ఈ రెండూ తలుచుకొని ఉభయులు యేడ్వటం మొదలుపెట్టారు. ఆ రోజల్లా ఇద్దరూ అన్నం తినలేదు. అట్లాగే మంచాలు కరుచుకొని పడిఉన్నారు. పొరుగూరు రంగుల పనికిపోయిన భద్రిరాజు రాత్రి తొమ్మిదిగంటలకు లిల్లాయిపదాలు పాడుకుంటూ యింటికి వచ్చాడు. తల్లీ తండ్రీ యిద్దరు దీర్ఘరోగం పట్టినవాళ్లలాగా ఉక్కిరిమంచాలమీద పడిఉన్నారు. వాళ్లను చూడగానే భద్రి అడిలిపోయి "ఏమి అమ్మా! నాయనా! ఇట్లా ఉన్నారేం? అన్నం తినలేదా? బియ్యంలేవా? అన్నం వండలేదా?" అన్నాడు.

"మా కింకేం అన్నం మా కూట్లో దుమ్ము పోశావుగా" అన్నాడు తండ్రి.

"నాయనా! నీవు లేకపోతే మా బ్రతుకేమిటు"ని యేడ్చింది తల్లి.

భద్రికి ఏమీ అర్థంకాలేదు. నాయనా; అమ్మా అట్లా అనటమే వాడెఱుగడు. "ఏమిటి నాయనా అట్లాఅంటావ"న్నాడు తెంపేలుపడినట్లయి.

"ఏమనేది నీవుచేసే చేష్టలకు? ఈవూళ్లో పుట్టాను, యీ వూళ్లో పెరిగాను, డెబ్భై యేళ్లముండాకొడుకు నైనాను. గుర్రాజు యిటువంటివా డనిపించుకొని యెఱుగను. నీమూలంగా నేటికి నా పరువు పొయ్యే రోజు వచ్చింది" అన్నాడు తండ్రి.

భద్రకి మనుస్సు కొంచెం జంకింది. అయినా నోటిబింకానికి "పరువుపొయ్యే పని నేనేం చేశాను నాన్నా?" అన్నాడు.

"ఏంజెయ్యాలె. ఆడపిల్లలతో పరియాచికాలు త్రాచుపాముతో చెలగాటమనీ ప్రాణంమీదికి తెస్తాయనీ, తెలియకపోయె. ఏదో పొద్దస్తమానము వ్రాస్తావు చదువుతావు ఏంలాభం బుద్ధిలేకపోయిన తరువాత" అన్నాడు తండ్రీ.

"అసలు చదువుకునే అమ్మాయిల ప్రస్తావన మనకెందుకు తండ్రీ!" అన్నదితల్లి.

"ఏమిటమ్మా మీమాటలు? నేను ఏమి ప్రస్తాపనలు జేశా"నని దబాయించాడు లేని ధైర్యం తెచ్చుకొని భద్రి.

"ఇంకా ఎదిరిస్తావెందుకు? మేనేజరమ్మగారికన్నీ తెలిసిపోయినాయి. నీవు యెవరో పిల్లకు వ్రాసిన ఉత్తరాలన్నీ పోగుపెట్టుకొని కూర్చున్నది. నీ ధైర్యమేమో. ఆ పిల్ల జబాబు వ్రాయడానికి చక్కగా అడ్రెసు వ్రాసి బేడకవరు ఆ ఉత్తరాల్లో పెట్టితివి. నీవు రంగులు వేసి నప్పుడు వ్రాసియిచ్చిన రసీదు సంతకాలు దస్తూరి ఆ ఉత్తరాల దస్తూరి ఒక్కమాదిరిగా ఉన్నదట. పైగా ఆ అమ్మాయి పేర కథ వ్రాసి పత్రికలో వేశావుట. ఏమిటి నీ ధైర్యం? ఇన్నాళ్లనుంచీ పెద్దమనుషుల ఇళ్లలో మసులుతున్నాము. ఎన్నడైనా ఒక్కమాట అనిపించుకున్నామా? నీకురంగులు వేయడం బాగా వచ్చీరాకమునుపే అమ్మా! అనిపోయి అడిగితే మూడువందలరూపాయల పనిఇచ్చిందే! ఆమె స్కూలుపిల్లలకేనా నీవు ఉత్తరాలు వ్రాయడం? అయ్యో నాయనా! ఎంతపని చేశావురా. చేతికందివచ్చిన వాడవు. నిన్నే జైలుకోపంపితే మేమెట్లా బ్రతకంరా పెద్దతనంలో నిన్ను వదలి ఎట్లా బ్రతకంరా అని తండ్రి పెద్దగా యేడ్చాడు. తల్లి అంతకంటె యేడ్చింది.

భద్రికి ఢక్కతిప్పుకోడానికి వీలులేకపోయింది. అవును కాదని వాదించడానికి గూడా అశక్తుడైపోయినాడు. నిలుచున్న చోటనే కూలబడిపోయినాడు. ముఖం గుడ్డతో కప్పుకున్నాడు. ఏడుస్తున్న వెక్కు అప్పుడప్పుడు వినిపిస్తున్నది. అంతే ఏల్లం కొట్టిన రాయిలాగా ఉండిపోయినాడు, తప్పుచేసిన వాడికి ఆ విషయం వెల్లడైనప్పుడు పైవాళ్లవల్ల కలిగేబాధకంటె మనస్సులో కల్గేసంక్షోభం దుర్భరమైంది. ఇతరులవల్ల కలిగే బాహ్యమైన వ్యతిరేకతకు తిట్లకు, కొట్లకు, తిరస్కారాలకు, తప్పుకొని తిరగడం సులభం కాని అంత స్సంక్షోభానికి లోనుగాకుండా తప్పుకొని


# మలబద్ధకము

## మిమ్ము క్రుంగదీయుచున్నదా?




ఔను, మలబద్ధకము చాలా బాధకలిగించు వ్యాధి. అది మిమ్ము క్రుంగదీస్తుంది, మాంద్యం కలిగిస్తుంది. నిరుత్సాహం చేస్తుంది. అయినా కూడా ప్రపంచంలో లక్షలాది ప్రజలు ఒక్కదినం కూడా బాధ పడరు. ఇందుకు కారణం అతి సులభమైన, నమ్మకమైన మందు బ్రూక్‌లాక్స్ కనిపెట్టుటే! రుచికరమైన యీ చాకొలెట్ భేదిమందు, మలవిసర్జనను మామూలుగా కలిగించి, మీ శరీరంలోని అపరిశుద్ధమును తీసివేయును. నిద్రకు ముందు ఒక చిన్న ముక్క తీసికొని, దీనివలన కలిగే లాభాన్ని మరునాడు అనుభవించండి. మీరు ఎక్కువ ఉత్సాహంగా, బాగా, శక్తివంతంగా వుండగలరు. మీరు చాలా మెరుగుగా కన్పిస్తారు

బ్రూక్‌లాక్స్
మిమ్ము రాత్రికి రాత్రి
సరిదిద్దును

(వెస్ట్ మినిస్టర్ లాబొరేటరీస్ లిమిటెడ్, లండన్ వారి నిర్మాణము)

ఏజంట్లు:
ఓరియంటల్ మర్కెంటైల్ ఏజెన్సీ,
99-A, అర్మీనియన్ వీధి,
మద్రాసు.

GMA.20

# ప్రణయ లేఖలు

తిరగడం ఎట్లా సాధ్యమవుతుంది? ఎక్కడికి వెళ్ళినా, ఏమి చేసినా, కూర్చున్నా నిలుచున్నా నిద్రపోయినా పట్టిపల్లార్చే మహా యాతన అది. భద్రికి తాను నీలను చేసిన అవహేళనలు, వ్రాసిన లేఖలు, కథలు అన్నీ జ్ఞప్తికి వచ్చి అతనికి వేదనను కలిగించడం మొదలు పెట్టినాయి. ఒళ్లంతా తేళ్లు జెర్రులు ప్రాకినట్లయి బాధపడటం మొదలు పెట్టాడు. ఆ రాత్రి తిండీ లేదు నిద్రా లేదు. ఆ అమ్మాయిని తనన్న మాటలు వాడిమొనలై తన్నే పొడవటం మొదలు పెట్టినాయి. ఎప్పుడైనా కూరుకువస్తే అవే కలలు. అవే కలవరింతలు. దుశ్చేష్టలు ఎంత జాగ్రత్తగా కన్నులు కప్పి చేసినా ఎంత ఉజ్వలంగా పైకి వచ్చి అపరాధిని పొడిచివేస్తాయో అనుభవ పూర్వకంగా తెలుసుకున్నాడు భద్రి. ఉపవాసంతో యేడ్పులతో రేయి వేగిపోయింది. ఉదయం ప్రభావతీదేవిదగ్గిరకు పోయి క్షమాపణ చెప్పుకుందాము రమ్మని తండ్రి వేధిస్తే భద్రి రానని మొరాయించాడు. రాకపోతే ఆమె పోలీసులకు రిపోర్టు చేస్తుందనీ, దానితో నీ బ్రతుకు మరీ పాడైపోతుందనీ, పోలీసుల నోట్లో పడకముందే వెళ్లి ఆమె పాదాలమీద పడితే రక్షిస్తుందనీ, "నీవు నా వెనుక ఉండు అంతే అన్ని యేడ్పులు నేనే ఏడుస్తా"ననీ, తండ్రి మొత్తుకున్నాడు. "నాయనా! మీ తండ్రి వెంట వెళ్ళు. పెద్దతనంలో మమ్మ ఏడిపించబోకు" అని తల్లి అక్కున చేర్చుకొని బ్రతిమలాడింది. ఆ పూట గూడా వాళ్లకు అన్నాలు నీళ్ళు లేవు. కాని యేడిస్తే ఏమవుతుంది? ఆమె యెదట పడవలసిందే! తల్లీదండ్రీ బ్రతిమలాడి బ్రతిమలాడి ఎన్నో విధాల చెప్పి చెప్పి కడుపు తరుక్కుపోయేటట్టు యేడ్చి యేడ్చి ఒప్పించారు. పోలీసుల యెదుటపడితే ఏం బాధలు పెట్టుతారో, దానికంటె సహృదయయైన ప్రభావతీదేవి యెదుట పడటమే మేలని భద్రికి కూడా తోచింది.

## 6

నీల పేర కథానిక ప్రచురింపబడిన సంచిక వచ్చి మూడు రోజులైంది. ఆ రోజు ఆదివారం. స్కూలు లేదు. కాని స్కూలు హాలులోనే ప్రభావతీదేవి వ్రాతబల్ల ముందు కుర్చీలో న్యాయాధిపతిలాగా కూర్చున్నది. పక్క కుర్చీలో హెడ్మిష్ట్రెస్సు కూర్చున్నది. కుడిప్రక్క బెంచీమీద నీల, కనకవల్లి యెడముఖం పెడముఖంగా కూర్చున్నారు. ఎదుట గుర్రాజు అతని కొడుకూ వచ్చి నేలమీద కూర్చున్నారు.

"భద్రీ! నీల ప్రైజు పుస్తకం కనకవల్లి తీసుకవచ్చింది నీకోసమేనా?"

"నాకోసం కాదండీ. నేనెప్పుడు ఆ పుస్తకం కనకవల్లిని అడగలేదండీ."

"అబద్ధాలతో ప్రయోజనం లేదు. ఏమి కనకవల్లీ! మీ అన్నయ్య పుస్తకం తెప్పించింది ఇతనికోసమే అన్నావుగా."

"అవును మా అన్నయ్య అట్లాగే చెప్పాడండి"

"అయితే ఆ పుస్తకం అడగలేదంటావేం?"

భద్రి మాట్లాడలేదు.

"కనకం ఆ పుస్తకం భద్రివద్ద ఎన్నాళ్లున్నది?"

"వారం రోజులు."

"వారం రోజులైనతరువాత మ...
తెచ్చియిస్తే నీవే నీలకు ఇచ్చావా?"

"అవును."

"అందులో ఉన్న ఉత్తరం ...
యిచ్చావా?"

"నేను చూడలేదండీ"

"అసలు ఉత్తరం ఎక్కడ పెట్టావ..."

"ఛీ దుర్మార్గుడా ఇందాక ప్ర... నే నడుగలేదన్నావు! ఇప్పుడు ఉ... పెట్టలేదంటున్నావు! ఈ మాటల... నీ సంగతి తెలిసిపోయింది. ఇక ఉ... సరంగా అబద్ధాలతో తప్పుకోవాలని ప్ర... త్నించకు. నీవు వ్రాసిన ఉత్తరాలు... ఉత్తరాలకు జవాబులు కోరుతూ... నీ అడ్రెస్సుతో వ్రాసిపెట్టిన కవర్లూ ... యివిగో, ఈ బల్లమీదనే ఉన్నా... యస్. బి. రాజు అంటె నీవుగాక ... వరు? ఈ పేరుతోనే నీవు నా కన్న... దులపై సంతకం చేయలేదు? వాటికి ... విసమైనా తేడా లేదు. నిన్ను పట్టడా... ఇంతకంటె నిదర్శనా లేమి కావా... హెడ్మిష్ట్రెస్సుగారూ, ఈ ఉత్తరా... ఈ అడ్రెసు కవరు ఈ రశీదులు చూడం..." అని ఆమె చేతికిచ్చింది కాగితాలు. "... వారి ఉల్లాసంకొద్దీ వారి పాఠశాలలో ... కుంటారు, పాడుకుంటారు. వాళ్లప్రమే... నీకెందుకు? బాగా ఉంటే వలుక... బాటు సంతోషించవచ్చును. కాని ... నాధారంగా చేసుకొని ఒక అమాయక ... కకు ప్రేమలేఖలు, నీ ముఖం లేఖలు వ్రా... డమా? పైగా ఆ అమ్మాయి పేర ఆ... వ్రాయరాని కథ వ్రాసి పత్రికలో ప్ర... టించడమా? నీ కెంత ధైర్యం? దౌ... స్యుడా! నీ దుశ్చర్యకు నీ కెంత శిక్ష ... చినా కొంచెమే అవుతుంది. ఈ రో... మేము తలుచుకుంటే నిన్ను జైలు... పంపించగలం. ఏమండీ సుందరి ... గారూ! కాగితాలు మా చారు గా... దస్తూరి ఎట్లా ఉన్నది?"

"ఒక్క అక్షరమైనా వ్యత్యా... లేదండీ అన్నీ ఒక్క చేతిమీదుగా వ్రా... బడినట్లుగా స్పష్టంగా కనిపిస్తున్నా... అయినా మీ కిచ్చిన రసీదులమీదా, ... అడ్రెసు వ్రాసిన కవరుమీద ఒక్క... పేరు స్పష్టంగా కనిపిస్తూ ఉంటె ఇం... సంశయ మేమున్నదండీ!"

"విన్నావా! ఇది నీవే వ్రాసిన... స్పష్టంగా బుజువవుతున్నది. చిన్నవా... కొగలవాడవు. పెద్దవాళ్లు తెలిసిం... లున్నారు వాళ్ళ ముప్పు గడపవల... వాడవు. నీవు ఖైదులలోపడితివా? వా... అన్యాయంగా చచ్చి తా తారు. నీ... ఊరిలో పరపతిపోతుంది. పని పుట్టక..." అన్నది ప్రభావతీ దేవి.


## నపుంసక తైలం

అంగనరములు బలహీనతి చెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును అనుభవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ. 10/-లు. వి. పి. రూ 1-4-0

కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.

డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్, ములక పేటబిల్డింగ్స్, హైదరాబాదు-(దక్షన్)





## కొత్తగా ప్రవేశపెట్టబడినవి

అందము, పటిష్టముగల ఉక్కు కుర్చీలు సరసమైన వెలలో కొనుటకు మమ్మ సంప్రదించండి.

వివరములకు నేడే వ్రాయండి:

## లల్లూరాం అండ్ కో,

వెలగలేటివారి వీధి, : : విజయవాడ - 1.

"కొత్త పోరూమ్ - మారుతి సినిమా కెదురుగా."

అవుతోయి! ఈ గొడవతో నీ జీవితం భగ్నమైపోతుంది. దాక్షిణ్యంగలవారి అనుగ్రహం పోగొట్టుకొని పోలీసుల కషడీలోకి పోతే వాళ్లు నిన్ను పాపం అనరు. ముందు కొట్టి మాటాడుతారు. బక్కప్రజనాన్ని చూస్తే వాళ్లు మరీ బాధిస్తారు. ఎందుకు చెడిపోతావు? మేనేజరమ్మగారివద్ద తప్పవొప్పుకొని క్షమాపణకోరితివా గెంపవ చెవిని బడకుండా ప్రథమాపరాధం క్షమింపబడుతుంది" అన్నది హెడ్మిష్ట్రిస్సు సుందరీబాయి.

"భద్రి క్షణం ఆలోచించాడు. హెడ్మిష్ట్రిస్సు హితవే ఉచితంగా ఉన్నదనిపించింది. మేనేజరమ్మగారి ఆగ్రహంచూస్తే తన్ను సర్వనాశం చేసేటట్టుగా ఉన్నది. ఏదో అల్లరికాకుండా తప్పు ఒప్పుకొని బయటపడడమే క్షేమమనిపిస్తున్నది వానికి.

ఇంతలో ప్రభావతీదేవి మళ్లీ అందుకున్నది. "భద్రీ! ఏమంటావు? ఉత్తరాలు వ్రాసింది నీవేనా? నిజం చెప్పు పోలీసు వాళ్లకు రిపోర్టు వ్రాసిఉంచాను అది పోలీసు స్టేషనుకు పంపకముందే క్షమాపణకోరడమో రచ్చను పడటమో తేల్చుకో. కేసు పోలీసు వాళ్లకిచ్చిన తరువాత వ్యవహారం నాచేయి మిగిలిపోతుంది. అప్పుడు నీవూ నేనూ గూడా ఏమీచేసేదిలేదు. ఉభయులం వాళ్ల అధికారానికి లోబడవలసిందే." అన్నది ప్రభాతీదేవి!

"నాయనా! అమ్మగారివద్ద నిజంఒప్పుకో ఆమె తల్లివంటిది. మనలను అన్యాయం చేయదు. ఆ పోలీసువాళ్లచేతబడితే మనం బ్రతకము"ని కొడుకును కౌగలించుకొని ఏడ్చాడు గుర్రాజు.

"ఏమిరా భద్రీ; నిజంచెప్పు ఉత్తరాలు వ్రాసింది నీవేనా?"అన్నది ప్రభావతీదేవి.

తల నేలకు వంచుకొని గ్రుడ్లనీళ్ళు గ్రుడ్లకుక్కుకుంటూ గద్గదికమైన కంఠంతో "నేనేనండీ" అన్నాడు భద్రి.

"కథో?" అన్నది ప్రభావతీదేవి.

"కథగూడా నేనే వ్రాశాను."

"నివ్వ్రాసి ఆమె పేరు యెందుకు పెట్టావు?"

"ఆమె నా ఉత్తరాలకు జవాబివ్వలేదు, పైగా గోపాలస్వామి గుళ్లో నన్ను తిట్టింది."

"గుళ్ళో ఆమెను గోలచేస్తే తిట్టదూ?"

"నేను గోలచేయలేదు"

"మరి యెవరు చేశారు?"

"నావెంట వచ్చిన కుర్రవాళ్లు."

"అయితే నీవు అనిపించిన ట్లేగా? నీకిష్టం లేకపోతే వాళ్లను మందలించేవాడివిగా! అసలు ఆ అమ్మాయిమీద నీకు అభిమానం కలగడానికి కారణ మేమిటి?"

"ఆమె మృదుమధుర సంగీతమే."

"అయితే యిప్పుడు నీ అభిప్రాయ మేమిటి?"



పత్రజాలంమధ్య మార్జాలం

ఫొటో: టి. పరమేశ్వరసింగ్—హనుమకొండ

"నేను చేసినది తప్పేనని తెలుసుకున్నాను. క్షమింపవలెనని ప్రార్థిస్తున్నాను."

"పిచ్చివాడా! నేనెవరినిరా! క్షమించడానికి? నీవు యెవరియెడ అపరాధం చేశావో ఆమె క్షమించాలె."

భద్రి మాట్లాడలేదు.

"నీవల్ల పరాభవించబడినదానిని నేను కాదు—నీల. కనుక ఆమెనే నీవు క్షమాపణ కోరాలె."

భద్రి తల నేలకు వంచుకొని "నీలా కుమారీ! నన్ను క్షమించు" అన్నాడు దీనంగా.

"అన్నా! నిన్ను క్షమించక నీమీద నాకు విరోధ మేమున్నది? అనవసరంగా పిచ్చివ్రాతలు వ్రాసి నా మనస్సును కష్టపెట్టా" వన్నది, నీల నెమ్మదిగా.

ఎవరు చెప్పకుండానె భద్రి తల నేలకు వంచి నీలకు ప్రణమిల్లాడు.

"పిచ్చివాడా! వెండితెఱమీద బొమ్మలాటలు చూచి వెఱ్ఱిప్రణయాలు పెంచుకొని వెఱ్ఱివాడవైపోయినావు. ఎదిరి హృదయం తెలియకుండా ఇటువంటి వ్రాతలు వ్రాయడం చాలా నీచమైన పని. ఇకనైనా యువతులయెడ సోదరీభావం అలవర్చుకో." అన్నది ప్రభావతీదేవి తన కృషి ఫలించినందుకు సంతృప్తిపడుతూ.

వారి హితోపదేశానికి కృతజ్ఞత ప్రకటించినట్టు ప్రభావతీదేవికి సుందరీబాయికి గూడా చేతులు జోడించాడు భద్రి.

క్షణంసేపు అంతటా నిశ్శబ్దం ఆవరించింది. ఎవరి ఊహాపోహల్లో వారు ఉండిపోయినారు. వెంటనే ప్రభావతీదేవి కనకవల్లివంక చూచి ఆ నిశ్శబ్దాన్ని భేధిస్తూ "కనకం! నీవీ విషయంలో చాలా నీచంగా ప్రవర్తించావు. నీకు విషయం తెలిసినప్పుడు నీలకు అండగా ఉండి ఎదిరిని ఎదిరించవలసిందిపోయి, వాళ్లకే సహాయం చేశావు. నీమద్దతు లేకపోతే యీ వ్యవహారం ఇంతకు వచ్చేదికాదు. మొన్న నీలపేర కథ పత్రికలో పడిననాడు విద్యార్థినుల కందటికీ చెప్పి పరిహాసం చేశావని తెలిసింది. నీవు మా స్కూలులో ఉండతగవు. ఈ సంవత్సరము నీవు పరీక్షకుపోకుండా డిబెయిన్ చెయడమే నీకు తగిన శిక్ష" అన్నది తీవ్రంగా.

కనకవల్లి భోరున యేడుస్తూ మేనేజరమ్మ కాళ్ళమీదా హెడ్మిష్ట్రిస్సు కాళ్లమీదా పడ్డది. "నీలా! నన్ను క్షమించ"మని నీల రెండు చేతులూ పట్టుకున్నది.

నీల వినయంగా ప్రభావతీదేవికి నమస్కరించి "అమ్మగారు నామీద దయఉంటే కనకవల్లినిగూడా క్షమించండి. నా వల్ల యెవరికీ అపకారం కలుగరా" దన్నది.

★